

# మల్లవ్వ మంచి భోజనం పెట్టింది : మంత్రి పొన్నం ప్రభాకర్





**సిద్దిపేట పవర్**

కోహెడ మండల కేంద్రంలోని సన్న బియ్యం లబ్దిదారుడు తలారి చంద్రయ్య మల్లవ్వ ఇంట్లో మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా సన్న బియ్యం పథకం ప్రారంభించిన తరువాత తమ కుంటుబానికి ఎంతో లబ్ది జరుగుతుందని తలారి చంద్రయ్య కుటుంబ సభ్యులు మంత్రి కి వివరించారు. ఈ సందర్భంగా తాము రేకుల గుడిసెలో నివాసం ఉంటున్నట్లు తెలిపి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. ఈమేరకు మల్లవ్వ మంచి భోజనం పెట్టిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుంటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీ నిచ్చారు.



# బహిరంగ సభను జయప్రదం చేయాలి !!

**సిద్దిపేట పవర్ :** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజలు కెసిఆర్ కోసం ఎదురు చూస్తున్నారని, ఓరుగల్లు సభ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు రావడం ఖాయమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. ఓరుగల్లు సభ ఎప్పుడెప్పుడా అని వెళ్ళడానికి ఉద్యమ కాలం నుండి నేటి వరకు పనిచేస్తున్న నీఖార్సయిన బి ఆర్ ఎస్ కార్యకర్తలుఎదురుచూస్తున్నారన్నారు.రాని చీమల దండులా కదలి వొచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు..



బచ్చన్నపేట మండలంలోని కట్కూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నీడిగొండ శ్రీనివాస్ కూతురు వివాహం వైభవంగా జరిగింది కల్యాణం కమనీయంగా సాగింది. కల్యాణఘట్టానికి ముందు.. వేద పండితుల మంత్రాశీర్వచనాలు, మంగళ వాయిద్యాల నడుమ వధూవరులకు పుష్పఛత్రాలు పట్టి.. వేదిక వద్దకు తోడ్కొని వచ్చారు. కల్యాణవేదికను సంప్రదాయ నిర్మాణశైలి ఉట్టిపడేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. సప్తవర్ణ రంజితంగా.. కళ్లు మిరుమిట్లు గొలిపే కాంతులతో, విభిన్న పుష్పాలంకరణలతో వివాహవేదిక ప్రాంగణమంతా నయన మనోహరంగా కనిపించింది. బంధు మిత్రుల సాక్షిగా కీర్తి చంద్ర మురళి కృష్ణ మూడుముళ్ల బంధంతో అచ్చతెలుగు సంప్రదాయంలో జరిగిన ఈ వివాహానికి హాజరైనా నాయకులు మరియు యూత్ సభ్యులు సాయి రమాకాంత్ అజయ్ శ్రీకాంత్ అఖిల్ సంజయ్ తదితరులు పాల్గొన్నారు



# మత విద్వేషాలు రెచ్చగొడితే చర్యలు

**సిద్దిపేట పవర్** జిన్నారంలో శివలింగాన్ని కోతులు తోసివేయడంతో ధ్వంసమైనట్లు మల్టీజోన్ 2 ఐజీ సత్యనారాయణ తెలిపారు. బుధవారం సంగారెడ్డి ఎస్పీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిన్నారం ఘటనపై పోలీసు శాఖ సమగ్ర విచారణ చేపట్టినట్లు చెప్పారు. పోలీసుల విచారణలో కోతుల కారణంగానే జిన్నారంలో నిర్మాణంలో ఉన్న శివాలయంలో శివలింగం దెబ్బతిన్నట్లు తేలిందన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఐజీ సత్యనారాయణ ప్రదర్శించాఈనెల 19న సాయంత్రం 5.24 గంటల సమయంలో కొన్ని కోతులు వచ్చి శివుని విగ్రహాన్ని గుట్టపై నుంచి కిందికి తోసివేసినట్లు చెప్పారు. కోతులు తోసివేయడంతో శివుడి విగ్రహం ధ్వంసమైందన్నారు. మంగళవారం సాయంత్రం మదర్సా విద్యార్థులు ఆటలు ఆడుకుని శివాలయం ముందు నుంచి వెళ్తున్న క్రమంలో కొంతమంది వారిని చూశారన్నారు. ఆలయంలో శివుని విగ్రహాన్ని మదర్సా విద్యార్థులు ధ్వంసం చేసి ఉంటారని నిర్ణయానికి వచ్చిన కొందరు ఆందోళనకు దిగినట్లు తెలిపారు.

## మిత్రుని చెల్లెలు పెళ్ళికి సాయం ఇతర మిత్రులతో కలిసి

# రూ.11, 016లు చేయూత

**సిద్దిపేట పవర్ :** అమ్మానాన్న లేని అమ్మాయి వివాహానికి నంగునూరు మండలం తిమ్మాయి పల్లికి చెందిన రంగధాం భాను తోటి మిత్రుల సహాయంతో బుధవారం రూ.11,016ల ఆర్థిక సహాయం అందించారు. గజ్వేల్ పరిధిలోని క్యాసారం గ్రామానికి చెందిన కనక ప్రసాద్ చెల్లెలు వివాహానికి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటు న్నానని తన మిత్రుడు అయిన భాను కు ఫోన్ లో తెలియజేశాడు. దీంతో రంగధాం భాను తన మిత్రులందరి సహాయ సహకారాలతో వివాహానికి రూ.11016ల ఆర్థిక సహాయం అందజేశారు.





# భూభారతితో భూసమస్యల పరిష్కారం

**సిద్దిపేట పవర్** :రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన భూభారతి చట్టంతో రైతుల భూసమస్యలు సులభంగా పరిష్కరించుకోవచ్చని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. బుధవారం కోహెడ మండలంలో ఆయన విస్తృతంగా పర్యటించారు. కోహెడలో అప్పయ్యగుడి నిర్మాణాన్ని పరిశీలించారు. అనంతరం తలారి చంద్రయ్య అనంతరం కోహెడలో కుర్మసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆ తర్వాత కోహెడ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సులో మాట్లాడుతూ.. ప్రతి ఊరికి ఒక వీఆర్వోవోను నియమిస్తామని తెలిపారు. ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలోనే భూసమస్యలు పరిష్కరించేలా చట్టం చేసినట్లు తెలిపారు. అనంతరం కలెక్టర్ మనుచౌదరి, అదనపు కలెక్టర్ హమీద్ అన్సారీ భూభారతిపై రైతులకు అవగాహన కల్పించారు.కార్యక్రమాలలో ఆర్డీవో రామ్మూర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి, ఏఎంసీ చైర్‌పర్సన్ బోయిని నిర్మలాజయరాజ్, వైస్ చైర్మన్ భీంరెడ్డి తిరుపతిరెడ్డి, నాయకులు మంద ధర్మయ్య, బొమ్మ శ్రీరామ్‌చక్రవర్తి, మంద పవన్, కర్ణకంటి మంజులారెడ్డి, దొమ్మాట జగన్‌రెడ్డి, బస్వరాజు శంకర్, తడిసిన రవీందర్‌రెడ్డి, కర్ర రవీందర్, కోనే శేఖర్, భీంరెడ్డి మల్లారెడ్డి, తహసీల్దార్ సురేఖ, వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# 27న పార్టీ జెండాలు ఆవిష్కరించాలి

**సిద్దిపేట పవర్** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం న్యాల్‌కల్ మండలంలోని మామిడ్గి గ్రామ శివారులోని ఎస్ఎస్‌వీ కన్వెషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో విఫలమైందని దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి చైతన్యపర్చాలన్నారు.